ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 171 మంగళవారం 24-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధం ముగిసింది..

### ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్



**ఇజ్రాయెల్ :** ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య 12 రోజులుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పడిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు అంగీకరించిన రెండు దేశాలకు అభినందనలు కూడా తెలిపారు. 'ఇకపై అంతా అనుకున్నట్టే జరుగుతుందని భావిస్తున్నా.. జరుగుతుంది కూడా. ఈ 12 రోజుల యుద్ధాన్ని ముగించినందుకు.. ముగించే ధైర్యసాహసాలు, ఇంటెలిజెన్స్‌ను కనబరిచిన ఇరు దేశాలకు శుభాకాంక్షలు' అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. కాల్పుల విమరణ దశలవారీగా జరుగుతుందని ఆయన చెప్పే ప్రయత్నం చేశారు. తొలుత ఇరాన్ కాల్పుల విరమణ ప్రారంభిస్తుందని, ఆ తరువాత 12 గంటలకు ఇజ్రాయెల్ కూడా దాడులను ఆపేస్తుందని అన్నారు. ఈ ఒప్పందాన్ని ఇరు దేశాలు గౌరవిస్తాయని కూడా తెలిపారు. యావత్ మధ్య ప్రాచ్యాన్ని నాశనం చేయగల ఈ యుద్ధం కొన్నేళ్ళ పాటు జరిగి ఉండేదని, కానీ అలా జరగలేదని చెప్పుకొచ్చారు. ఇరు దేశాలకు , మధ్య ప్రాచ్య ప్రాంతానికి దేవుడి దీవెనలు ఉంటాయని కూడా అన్నారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ అధికారికంగా ఇంకా స్పందించలేదు. అయితే, ఇరాన్ మళ్లీ దాడులకు దిగనంతకాలం కాల్పుల విరమణ తమకు అంగీకారమేనని ఇజ్రాయెల్ పేర్కొన్నట్టు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి.

## మూడు రోజుల పాటు నగరంలో వర్షాలు



హైదరాబాద్ సిటీ: నగరంలో వాతావరణం చల్లబడింది. సోమవారం పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. మరో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలిపారు. కాగా, సోమవారం రాజేంద్రనగర్, మల్కాజిగిరి ముషీరాబాద్, ఉప్పల్, షేక్‌పేట, అల్వాల్, మారేడ్‌పల్లి, శేరిలింగంపల్లి బాలానగర్ ప్రాంతాల్లో తేలికపాటు జల్లులు కురిశాయి. ఇదిలాఉండగా మంగళ, గురువారం రెండు రోజుల పాటు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల గాలులు ఉత్తర దిశగా గంటకు 6-10 కిలోమీరట్ల వేగంతో వీస్తాయని అధికారులు తెలిపారు.

# బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరతాం

- రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి చుక్కనూ వదులుకోం - బనకచర్లపై జూలై మొదటివారంలో సీఎల్పీ సమావేశం
- బీఆర్ఎస్ హయాంలోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన - కాళేశ్వరం చరిత్రనంతా ఘోష్ కమిషన్ ముందుంచుతాం
- ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా నూతన క్రీడా విధానం - మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్‌ఐటీ, 1080 సీట్లతో ప్రవేశాలు
- ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం - సంగారెడ్డిలో రెండు కొత్త మునిసిపాలిటీల ఏర్పాటు
- ఆర్థిక అభివృద్ధికి నిపుణులతో సలహా మండలి - 2035 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం
- డిసెంబరు 9న రైజింగ్ విజన్-2047 ఆవిష్కరణ - క్యాబినెట్ నిర్ణయాలు.. మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్, జూన్ 23: గోదావరిపై ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ప్రాజెక్టులను ఒప్పుకొనేది లేదని, గోదావరిలో రాష్ట్ర వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోకూడదని తీర్మానించింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు చట్టపరంగా, న్యాయపరంగా అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని క్యాబినెట్ తీర్మానించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని ఇప్పటికే కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సీఎం రేవంత్, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ స్వయంగా ఢిల్లీకి వెళ్లి కలిసి విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి బనకచర్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందని, దానిని అడ్డుకోలేని అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు మసి పూసి మారేడుకాయ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. బనకచర్లకు సంబంధించిన పూర్తి వివరాలను జూలై మొదటివారంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరికీ ప్రజెంటేషన్ ద్వారా వివరించాలని నిర్ణయించామన్నారు. గోదావరి-బనకచర్లపై ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి జూలై మొదటివారంలో సీఎల్పీ సమావేశం నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు.

**కాళేశ్వరంపై కమిషన్‌కు నివేదిక..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై క్యాబినెట్ చర్చించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కమిషన్‌కు చెప్పాల్సిన పూర్తి విషయాలను ఆధారాలతో ప్రభుత్వం తరపున ఈ నెల 30లోపు నివేదిక అందజేస్తామన్నారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరంపై క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు ఉద్దేశం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిందా? లేక ఇతర విషయాలు ఏమైనా ఉన్నాయా? అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాలు, క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించిన అంశాలు, గతంలో రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన నివేదిక, ప్రాజెక్టు కట్టాల్సిన చోటు, కట్టిన చోటు, సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక, ఆ సమయంలో క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేశారా, లేదా అనే పూర్తి వివరాలను ప్రభుత్వ పక్షాన కమిషన్‌కు లిఖితపూర్వకంగా అందించాలని మంత్రిమండలి తీర్మానించినట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యతను అప్పగించామన్నారు. ఇక ఈ వానాకాలం పంటలకు రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతులకు రికార్డు వేగంతో విజయవంతంగా అందించిందని తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని మంగళవారం రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని క్యాబినెట్ నిర్ణయించిందని చెప్పారు.

**ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం..**

రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సోనియగాంధీ పుట్టినరోజైన డిసెంబరు 9వ తేదీలోపు అన్ని జిల్లాల్లో ఈ విగ్రహాలను ఆవిష్కరించాలని నిర్ణయించినట్లు పొంగులేటి తెలిపారు. ఇక హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ప్రతిపాదనలను క్యాబినెట్ ఆమోదించిందని చెప్పారు. ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను ఈ సందర్భంగా క్యాబినెట్ పరిశీలించిందని, చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల పొడవు ఉండే అలైన్‌మెంట్‌కు తుది ఆమోదం తెలిపిందని వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్ర పునర్విభజన చట్టంలో అపరిష్కృతంగా ఉన్న అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గం సమావేశం ఉంటుందని, అందులో తీసుకున్న నిర్ణయాలను ప్రతి మూడునెలలకోసారి సమీక్షించాలని తీర్మానించామని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారంలను మునిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ రెండు మునిసిపాలిటీల్లోని పోస్టులతోపాటు మొత్తం 316 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపిందన్నారు.

## రఘునందన్.. నిన్ను చంపేస్తాం

**బీజేపీ ఎంపీకి మావోయిస్టుల పేరిట బెదిరింపు ఫోన్‌కాల్**

**డీజీపీ, సంగారెడ్డి ఎస్పీకి రఘునందన్‌రావు ఫిర్యాదు**

**'ఆపరేషన్ కగార్'పై ఇటీవల మాట్లాడిన రఘునందన్**



**సంగారెడ్డి/కీసర, జూన్ 23:** బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మావోయిస్టుల పేరిట బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. సోమవారం మేడ్చల్ జిల్లా దమ్మాయి గూడలో ఓ పాఠశాలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రఘునందన్ హాజరై మధ్యాహ్న భోజనం చేస్తుండగా ఫోన్ చేసిన ఆగంతకుడు, "జాగ్రత్తగా ఉండు...లేదంటే నిన్ను ఈరోజే చంపేస్తాం' అంటూ హెచ్చరించాడు. తాను ఎంపీ పీఏను మాట్లాడుతున్నానని చెప్పగానే కాల్ కట్ చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే మళ్లీ కాల్ చేసి, "మీ ఎంపీని ఈరోజు చంపేస్తారు. మధ్యప్రదేశ్ నుంచి దళాలు వస్తున్నాయి. రాత్రి 12 గంటల వరకు చేరుకుంటారు. జాగ్రత్తగా ఉండమని చెప్పు" అంటూ హెచ్చరించాడు. రెండోసారి వచ్చిన ఫోన్‌కాల్ సంభాషణను రఘునందన్‌రావు రికార్డు చేయించారు. వెంటనే డీజీపీతోపాటు సంగారెడ్డి ఎస్పీకి ఫోన్‌ద్వారా ఫిర్యా దు చేశారు. కాగా, ఈ కాల్‌ను ఇంటర్నెట్ నుంచి చేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు సంగారెడ్డి ఎస్పీ పరితోశ్ పంకజ్.. ఎంపీకి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై పోలీసులు ప్రత్యేక బృందాలతో విచారణ జరుపుతున్నారు. ఆగంతకుడు మధ్యప్రదేశ్ అంటూనే స్పష్టమైన తెలుగులో మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా ఆకతాయిలు ఫేక్ కాల్ చేశారా? లేక రఘునందన్ అంటే పడనివాళ్లు ఈ పనికి పాల్పడ్డారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆపరేషన్ కగార్‌పై మాట్లాడినందుకేనా?**

మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు మద్దతుగా రఘునందన్‌రావు ఇటీవల పలు సందర్భాల్లో మాట్లాడారు. అందు కే ఆయనకు బెదిరింపు కాల్ వచ్చిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మావోయిస్టులు తమ చేతుల్లో తుపాకులు పట్టుకొని చర్చలకు పిలవాలని కోరడం సమంజసంకాదని, ఆయుధాలు వదిలి చర్చలకు రావాలని తాను అన్నట్లుగా రఘునందన్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పుకొచ్చారు. కానీ, ఫోన్ చేసిన వ్యక్తి ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. కాగా, బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చినప్పటికీ రఘునందన్ తన ముందస్తు షెడ్యూల్ ప్రకారం మెదక్ జిల్లా చేగుంట పర్యటనకు వెళ్లారు.

## స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 30 రోజుల్లో తేల్చేస్తాం!

**హైకోర్టును గడువు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం**

**కోటా ఖరారైన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తాం: ఎన్నికల సంఘం**

**సర్పంచ్‌ల పదవీకాలం ముగిసేలోపే జరపాలి కదా?.. ఇంకెంతకాలం?: హైకోర్టు**

**సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ మేరకే చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వివరణ**

**మాజీ సర్పంచ్‌ల పిటిషన్లపై తీర్పు రిజర్వు**




**హైదరాబాద్, జూన్ 23:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ వర్గాలకు రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రకటించడానికి 30 రోజుల గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. 30 రోజుల్లో తన బాధ్యతలను నెరవేర్చి రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) తమ సమ్మతి(కాంకరెన్స్) తెలియజేస్తామని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నెరవేర్చాక 60 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో అటు రాష్ట్ర ప్రభుత్వానికి, ఇటు ఎన్నికల సంఘానికి ఆసక్తి కొరవడిందని పిటిషనర్లు అయిన మాజీ సర్పంచులు హైకోర్టుకు నివేదించారు. నల్గొండ జిల్లా తాకట్లెపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచి కొప్పుల పార్వతి, నల్గొండ జిల్లాలోని మరో ఐదుగురు తాజా మాజీ సర్పంచులు గ్రామ పంచాయతీ ఎన్నికలు సత్వరమే నిర్వహించాలని కోరుతూ 2024 జనవరి 31న పిటిషన్లు దాఖలు చేశారు. సదరు పిటిషన్‌లు పలుమార్లు వాయిదాపడి తాజాగా సోమవారం జస్టిస్ టీ మాధవీదేవి ?ఏకసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదించారు. "2024 జనవరి 31తో పంచాయతీల పదవీకాలం పూర్తయింది. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం, ఎస్ఈసీ చొరవ చూపించడం లేదు. ఆలస్యానికి కారణం తాము కాదంటూ పరస్పరం ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటున్నారు. పంచాయతీల పదవీకాలం ముగిసే లోపే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం, పంచాయతీరాజ్ చట్టం నిర్దేశిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు రాకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు ఒక తీర్పులో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ పని ఎందుకు చేయడం లేదు?" అని న్యాయవాది ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు. ఎన్నికల నిర్వహణలో ఆలస్యమైన మాట వాస్తవమే అయినప్పటికీ దానికి బలమైన కారణాలు ఉన్నాయని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ పద్ధతిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దానికి కొంత సమయం పట్టిందని తెలిపారు.సుప్రీం చెప్పినట్లుగా కేవలం రిజర్వేషన్లు నిర్ధారించేందుకే డెడికేటెడ్ బీసీ కమిషన్ వేశామని, శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీశామని, ఇక రిజర్వేషన్ల ప్రకటనే మిగిలిందని వివరించారు. మరో 30 రోజుల సమయం ఇవ్వాలని కోరారు.

# నూతన పెన్షన్ చట్టాన్ని ఉపసంహారించుకోవాలి

## విశ్రాంత ప్రభుత్వఉద్యోగుల సంఘం తొర్రూరు మండలశాఖ డిమాండ్




**తొలి సమయం తొర్రూరు, జూన్ 23**

భారత పార్లమెంట్లో ఇటీవల దేశంలోని పెన్షనర్లకు తీవ్ర నష్టం కలిగించే విధంగా రూపొందించిన నూతన పెన్షన్ చట్టాలను వెంటనే ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేస్తూ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాద్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెన్షన్లు పొందుతున్న పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని తక్షణమే ఉప సంహరించు కోవాలని పెన్షనర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు మైస నాగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు సోమయ్య నేతృత్వంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నూరు కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్, కోశాధికారి చెన్నోజు విజయ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజే శారు. పార్లమెంట్లో నూతనంగా ఆమోదించిన ఈ చట్టం వల్ల దేశవ్యాప్తంగా పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూపొం దించిన ఈ చట్టాన్ని ఉపసంహరించుక ొనేంతవరకు ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెన్షన్ల సంఘాలన్నీ సంఘటితంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రి కార్యాలయానికి తమ డిమాండ్లను చేరవేసినందుకుగాను ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ నాయకులు ఇట్టే సోమారెడ్డి మన్నూరు కోటయ్య , ఎండి యాకూబ్, చెన్నోజు విజయ్ కుమార్, కాల్వాని శ్రీనివాస్ రెడ్డి హనుమన్ల కృష్ణారెడ్డి, కాల్వాని మాసిరెడ్డి, దీకొండ వీరభద్రం, మంద సోమిరెడ్డి, కోమల్ల కిషన్ రావు, బోడ బాలాజీ, సత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా జంగిలి సాయిబాబా ఎన్నిక

## జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తాం

**బచ్చన్నపేట జూన్ 23 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అడహక్ కమిటీ అధ్యక్షులుగా జంగిలి సాయిబాబానుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లాల జగన్, జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు,జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం జగన్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోట్లాడే సంగం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు.అదేవిధంగా నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అందరూ ఐక్యంగా ఉండాలని,సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలని అన్నారు.ఈ అడహక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కోడూరి కార్తీక్ ,పులి రాజు, కోశాధికారిగా మినుకూరి లక్ష్మణ్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నీల పవన్, అల్వాల రాజు, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, ఇజ్జగిరి కరుణాకర్, కర్రె సంపత్,



సిరిపాటిఅరుణ్ కుమార్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగ శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్.



**తొలి సమయం తొర్రూరు జూన్ 23**

అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపుని చ్చారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని సిఐటియు మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి జమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆ కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ వ్యవస్థ కోసం అంబానీ ఆదానీలకు కొమ్ముకాస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కార్మికులను నట్టేట ముంచేందుకే కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. ప్రతి ఒక్క కార్మికుడు నడుం బిగించి కార్మిక చట్టాల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాకయ్య, రాములు, హమాలీ వర్కర్స్ నాయకులు మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట జూన్ 23 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పసుల తిరుపతి( 42) (వెంకటేశ్వర్లు) అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు అతి చిన్న వయసులో చనిపోవడం బాధాకరంగా ఉందన్నాడు మృతునికి ఇద్దరు కుమార్తెలు ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న నేనున్నానంటూ ప్రతి కుటుంబాని ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో నాగపురి బిక్షపతి పిట్టల ఇస్తారి తెలు శ్రీనివాస్ యాట రమేష్ కూరమ్ బాలయ్య కురాము వెంకటేశం చిలక నర్సయ్య సోప్పరి సిద్దులు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఇంగ్లీష్ మీడియం సరైనది



(విద్యా – వైద్యం జాతీయీకరణ): గత రెండు దశాబ్దాలుగా తెలుగు మీడియానికి ఆదరణ తగ్గుతూ ఇంగ్లీష్ మీడియానికి పెరుగుతుంది. ఏ మాత్రం అవకాశమున్న ఇంగ్లీష్ మీడియం స్కూళ్లకు పంపించాలన్న కోరిక, ఆసక్తి తల్లిదండ్రుల్లో పెరిగిపోయింది. దీన్ని గమనించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తెలుగు మీడియం స్థానంలో ఇంగ్లీష్ మీడియంను ఎల్.కె.జి. నుండి అమలు పరుస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మాతృభాష పేరుతో తెలుగును బోధన భాష (మాధ్యమం) గా నిర్వహిస్తున్నారు. గత 10 సం౹౹లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో క్రమ క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ ప్రైవేట్ విద్యా సంస్థల్లో పెరుగుతూ వచ్చింది. వాడ వాడల ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఎలాంటి విద్యా ప్రమాణాలు పాటించ కుండానే ప్రైవేట్ యాజమాన్యాలు ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళను నడపడం మూలంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. అయినప్పటికి గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు తమ పిల్లలను ఎన్ని వ్యయ ప్రయాసాలకైనా ఓర్చి ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళల్లో చేర్పిస్తున్నారు. దీనికి ఇంగ్లీష్ మీడియమే ప్రధాన కారణమైనప్పటికి ఇతర కారణాలు లేకపోలేదు. చదువు ఎంత వస్తుందో, రావట్లేదన్న దానికన్న ప్రభుత్వ విద్యాసంస్థలపై వున్న అపనమ్మకం తల్లిదండ్రులను ప్రైవేట్ స్కూళ్ళవైపు నడిపిస్తుంది. తెలిసో తెలియకనో లేక ఇంగ్లీష్ పై విపరీతమైన మోజుతోనో తల్లిదండ్రులు ఇంగ్లీషు మీడియాన్ని ఎంపిక చేసుకుంటున్నారు. దీన్ని మేధావులు తప్పక స్వాగతించాలి. ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియాన్ని ఎంపిక చేసుకోవడం సరైందే. "మొక్కై వంగనిది మ్రానై వంగునా" అనే సామేతను అంగీకరించే ప్రతి ఒక్కరు ప్రాథమిక దశ నుండే ఇంగ్లీషు మీడియం పద్ధతిని కూడ అంగీకరించాల్సి వుంది.మాతృ భాషగా తెలుగు (స్థానిక భాష)ను, రాజ్య భాషగా హిందీ (జాతీయ భాష)ను, అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషును నేర్పించాలన్న ఉద్దేశ్యంతో త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తున్నారు. దీని ప్రకారం 10వ, తరగతి పూర్తి అయ్యే నాటికి తెలుగు–హిందీ–ఇంగ్లీషు భాషల్లో విద్యార్థులకు పూర్తి ప్రావీణ్యం రావాలి. వాస్తవానికి 90% మంది విద్యార్థులకు ఇంగ్లీష్ చదవడం, రాయడం రావటం లేదు. తెలుగు మీడియంలో డిగ్రీలు పూర్తి చేసిన వారికి సైతం ఇంగ్లీషులో చదవడం–రాయటం–మాట్లాడటం సంపూర్ణంగా రాదనేది వాస్తవం. మాతృ భాషగా తెలుగు భాషను ఆదరించి గౌరవించాల్సిందే, కాని ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా ఇంగ్లీష్ మీడియంను ఒప్పుకోవాల్సిందే. ఈ మాటలంటున్నది మాతృభాషపై మమకారం తగ్గికాదు. పరాయి భాషపై వ్యామోహంతో అంటున్న మాటలు అంతకన్న కాదు. ఈ సందర్భంగా కొన్ని యదార్థాలను తప్పక చర్చించాల్సిందే. మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకుంటూ వాస్తవాల వెంట పరుగెత్తకున్న కనీసం అంగీకరించాల్సి వుంది. అక్షర జ్ఞానం లేని తల్లిదండ్రులు సైతం ఆంగ్లం వైపు దృష్టి సారించడం పట్ల కొందరు మేధావులు కలవర పడుతున్నారు. ప్రాథమిక దశ నుండే ఆంగ్ల మీడియంలో చదివించడం వలన పిల్లల మానసిక స్థితి పెరగదని, ఆలోచనాశక్తి ఉండదని, అంశాలను సరిగా అర్థం చేసుకోలేరని, వివరణాత్మకంగా చెప్పలేరని గగ్గోలు పెడుతున్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల మీడియంలో విద్యాబోధన వుండొద్దని గంటా పథంగా వాదిస్తున్నారు. వాస్తవానికి ఈ మేధావుల పిల్లలు, వారి పిల్లల పిల్లలు ఏరకమైన స్కూల్లో, ఏ మీడియంలో చదువుతున్నారో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని ప్రజలకు తెలియ పర్చాలి. చాల మంది ఈ రోజు ఉన్నత స్థితిలో వున్నవారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో చదివారన్నది కాదనలేని నిజం. వీరు చెబుతున్న నిజం వెనక మరొక అబద్ధం కూడా వున్నది నిజమే. ఈ రోజు ఉన్నత స్థితిలో వున్న ఏ వ్యక్తి తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో లేదా తెలుగు మీడియంలో చదివిస్తున్నారో బహిర్గతం చేయాలి. తమ చదువుల గురించి ప్రస్థావన చేస్తున్న పలువురు ఉన్నత వ్యక్తులు తమ పిల్లల చదువుల గురించి కనీస ప్రస్థావన కూడా చెయ్యటం లేదు. ఈ మద్య కొంత మంది మంత్రులు, మేధావులు, కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులు ఎక్కడ చదివారో పదేపదే చెబుతున్నారు కానీ, ప్రస్తుతం తమ పిల్లలు ఎక్కడ చదువుతున్నారో మాత్రం చెప్పడం లేదు. బహుశా చెప్పే ధైర్యం కూడా వారు చెయ్యడం లేదు. వాళ్ళు చదువుకున్న నాటి పరిస్థితులకు నేటి కాలమాన పరిస్థితులకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నది గమనించాలి. ఈ విషయంలో పాలకులు, ఉన్నత వ్యక్తులు నటిస్తున్నారు, ప్రజలు జీవిస్తున్నారు కాబట్టే నేటి కాలమాన పరిస్థితుల కనుగుణంగా ప్రజలు వారి స్థితిగతులను బట్టి ఆలోచిస్తూ నిర్ణయాలు తీసుకుంటూ కష్టమైన, నష్టమైన ఇంగ్లీష్ మీడియంలో ప్రైవేట్ స్కూళ్లలో చదివించడానికి సిద్ధపడుతున్నారు.ఇప్పటికి జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతున్న అనేక రకాల పోటీ పరీక్షలను ప్రభుత్వం ఇంగ్లీషు మీడియంలోనే నిర్వహిస్తుంది. యుపిఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (ఎస్సెస్సీ) మరియు కొన్ని రకాల ఎంట్రన్స్ పరీక్షలు, ఉద్యోగ పరీక్షలు ఇంగ్లీషు లోనే నిర్వహిస్తున్నారు. తెలుగు మీడియం విద్యార్థులు హిందీలోనో, ఇంగ్లీష్ మీడియంలోనో పరీక్షలు రాయడం, ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగాలు సాధించడం చాల కష్టతరవుతుంది. తెలుగు మీడియం చదివిన విద్యార్థులకు ఇదొక శాపంగా మారింది, ఇంగ్లీషు మీడియం విద్యార్థులు కళ్లముందే విద్యా–ఉద్యోగ అవకాశాలను కొల్ల గొట్టుకు పోతుంటే చెమటోడ్చిన తెలుగు మీడియం విద్యార్థులు చేసేదేమి లేక ఇంటిదారి పడుతున్నారు.వివిధ స్థాయిలలో జరిగే జాతీయ– రాష్ట్ర స్థాయిలల్లో విద్య– ఉద్యోగ పోటీ పరీక్షలు తెలుగు మీడియంలో పెట్టకుండా ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించడం మూలంగా గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ, తెలుగు మీడియం చదివిన పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆ నష్టాన్ని ఎలా పూడ్చాలో ఇంతవరకు ఎవరు, ఎప్పుడు కూడా ఆలోచించలేదు. గ్రామీణ ప్రాంత తెలుగు మీడియం విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లేదు. ఇంగ్లీషు భాష ఒక సమస్యగా వుంది. అదే వారి అభివృద్ధికి అవరోదంగా మారింది. ఉన్నత వర్గాలు, ఆర్థిక స్థోమత గల వారి పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో ప్రైవేట్ కార్పోరేట్ స్కూళ్ళలో, పట్టణాలలో చదువుతుండగా, పేదరికంలో ఉన్న ఆర్థిక స్థోమత లేని వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో, తెలుగు మీడియంలో, గ్రామాలలో చదువుతున్నారు. వారి మధ్య తీవ్ర అసమానతలు, వ్యత్యాసాలు వున్నాయి.వైద్య విద్యా, న్యాయ విద్యా, ఇంజనీరింగ్ విద్యా, శాస్త్ర–సాంకేతిక విద్యా మొదలైన ఉన్నత విద్యలు, పి.జి., పి.హెచ్.డి. కోర్సులు ఆంగ్ల మీడియంలోనే ఉంటున్నాయి. తెలుగు మీడియం విద్యార్థులకు వాటిని అభ్యసించడం కత్తిమీద సాము లాంటిదే. గతంలో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. మొదట ఇంగ్లీషు మీడియం అభ్యర్థులకేనని ఆ తర్వాత తెలుగు మీడియం వారు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ఆ తర్వాత వెంటనే తన ప్రకటను సవరించుకొని కేవలం ఇంగ్లీషు మీడియం వారికేనని ప్రకటించింది. ఈ రెండు ప్రకటనల మధ్య కాలంలో సమయం తక్కువగా ఉండటంతో అతికొద్ది మంది మాత్రమే తెలుగు మీడియం అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా వారికి మాత్రమే ఇంగ్లీషు మీడియం అభ్యర్థులతో పాటు నియామక పరీక్ష రాసే అవకాశం లభించింది. తెలుగు మీడియంలో చదివి ఉపాధ్యాయ శిక్షణ పొందిన లక్షలాది మంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని కోల్పోయారు. పరీక్ష రాసి అర్హత సాధించిన తెలుగు మీడియం అభ్యర్థులు సుప్రీంకోర్టు ఆదేశాలతో 3 సం?రాల తర్వాత నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ప్రభుత్వాలే త్రిభాషా సూత్రాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయి. దేశం లోపల ఏ మీడియంలో చదివిన వారికైనా సమాన విద్యా– ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఏ మీడియంలో చదివిన వారికి అదే మీడియంలో విద్యా– ఉద్యోగ పోటీ పరీక్షలు రాసుకోవడానికి, చదవడానికి అవకాశం కల్పించాలి. కానీ ప్రభుత్వం ఆ నియమాలను ఏమాత్రం పాటించడం లేదు. ఈ రకమైన అస్పష్టమైన, అన్యాయమైన ప్రభుత్వ విధానాల మూలంగా మాతృభాషలో విద్యాభ్యాసం కొనసాగించిన గ్రామీణ, పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో ప్రభుత్వానికి విద్యా మాధ్యమం పట్ల సరైన విధానం అంటూ ఏది లేదు. ప్రభుత్వమే ఆయా మాధ్యమాలలో చదివిన విద్యార్థుల పట్ల వివక్షతను కొనసాగిస్తుంది. ఇది రాజ్యాంగ విరుద్ధం, న్యాయ విరుద్ధం. పౌరుల ప్రాథమిక హక్కులను ఉద్దేశపూర్వకంగా కాల రాయడమే అవుతుంది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ భాషల విద్యార్థులకు హిందీని మాత్రమే బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తుంది. ప్రస్తుత హొమ్ శాఖ మంత్రి అమిత్ షా ప్రపంచ భాషగా వర్ధిల్లుతున్న ఇంగ్లీష్ భాషను ఎద్దేవా చేసి మాట్లాడడం ఆయన మూర?త్వానికి నిదర్శనం. ప్రస్తుతం అమిత్ షా వారసులు ఏ దేశంలో ఏ భాషలో చదివారు చదువుతున్నారు బహిర్గతం చేస్తే అమిత్ షా గొప్పతనం ఏమిటో బయటపడుతుంది.ప్రపంచ స్థాయిలో అన్ని రకాల సమాచారాలు ఆంగ్లంలోనే వుంటున్నాయి. ప్రభుత్వ కార్యకలాపాలు చాలా వరకు ఆంగ్లంలోనే జరుగుతున్నాయి. మాతృ భాషలు/ప్రాంతీయ భాషలను ఒక సబ్జెక్టుగా బోధిస్తూ సరైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తే సరిపోతుంది. దేశం మొత్తానికి కలిపి ఒకే విధానం అమలయ్యే అవకాశమున్న ఆంగ్ల భాషను ఉమ్మడి ఏకైక బోధన భాషగా గుర్తించి ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండి అమలు పర్చాలి. ఇప్పటి వరకు ఉద్యోగ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులకు దశల వారిగా శిక్షణ ఇచ్చి ఇంగ్లీషు మీడియం బోధకులుగా తయారు చేసుకోవాలి. సాధ్యం కాని వారిని ఇతర రంగాలకు తరలించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. ఇప్పటికే ఆలస్యమైంది. రాబోయే విద్యా సంవత్సరం నుండైన దేశ వ్యాప్తంగా ఇంగ్లీషు మీడియాన్ని అధికారికంగా ప్రవేశపెట్టాలి. ఇప్పటి వరకు తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులకు, ఇంగ్లీషు మీడియంలో ప్రాథమిక స్థాయి నుండి డిగ్రీ చదివిన విద్యార్థులకున్న ప్రావీణ్యానికి సరిపడా సిలబస్ ను రూపొందించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని అమలు చెయ్యాలి. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని ఇంగ్లీషు మీడియం సంవత్సరంగా ప్రకటించి అమలు చెయ్యాలి. ఇంగ్లీషు–తెలుగు మీడియం విద్యార్థులకు సమాన ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి. విశ్వ జంపాల, అడ్వకేట్ వ్యవస్థాపకులు: విశ్వ సమాజం 7793968907

# ఏపీ యూడబ్ల్యూజే దౌర్జన్యాలను అరికట్టండి

**విజయవాడ ప్రెస్‌క్లబ్‌ను అందరిదిగా మార్చేందుకు సహాకరించాలి - ప్రెస్‌క్లబ్ పేరు చెప్పి నిధులు దారిమళ్లిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**ప్రెస్‌క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి - -విజయవాడ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించిన జేపీసీ నేతలు**

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 23:** విజయవాడ ప్రెస్ క్లబ్ మాదే అంటూ ప్రెస్ క్లబ్ లోకి వచ్చే వేరే సంఘం జర్నలిస్టులను ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఇబ్బంది పెడుతున్న దృష్ట్యా ప్రెస్ క్లబ్ సాధన సమితి నాయకులు విజయవాడ పోలీస్ కమిషనర్ శ్రీ రాజశేఖర్ బాబు,విజయవాడ డిసిపి శ్రీమతి ఉదయ రాణి లకు పిర్యాదు చేశారు.సాధన సమితి వివరాలు ఇలా ఉన్నాయి...విజయవాడ జర్నలిస్టుల సంక్షేమం కోసం అలనాటి సీనియర్ జర్నలిస్టు పెద్దల నేతృత్వంలో జులై 1971లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత కాసు బ్రహ్మానంద రెడ్డి "ప్రెస్ క్లబ్, విజయవాడ" కు శంకుస్థాపన చేశారని, అయితే "ప్రెస్ క్లబ్" మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే హైదరాబాద్ లో ఏప్రియల్ 1975లో రిజిస్ట్రేషన్ అయినట్టుగా డాక్యుమెంట్స్ కనబడుతున్నాయనీ సిపి దృష్టికి తీసుకెళ్లారు. 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 1975లో రిజిస్టర్ అయిన ఏపీయూడబ్ల్యూజే కు ఎలా చెందుతుంది అన్నారు, అదేవిధంగా అలనాటి, నేటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు 1995లో ప్రెస్ క్లబ్ పేరు తోనే మొదటి అంతస్తును ప్రారంభించి ఉన్నారనీ, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో ఉన్న 1971 శిలాఫలకంలో కానీ 1995 శిలాఫలములో కానీ ఎక్కడ కూడా ఏపీయూడబ్ల్యూజే అనుబంధమని ప్రస్తావన రాలేదన్నారు. ఇక ఏపీయూడబ్ల్యూజే చెబుతున్న ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ బేలా 264 / 2018 లో ప్రెస్ క్లబ్ తమ అనుబంధం అంటూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 2018 లో కొంతమంది కలిసి చేసుకున్న రిజిస్ట్రేషన్ ఎలా న్యాయ సమ్మతం అని సాధన సమితి నేతలు కమిషనర్ కు తెలిపారు.... ఈ విషయంలో గత రెండు సంవత్సరాల క్రితమే అప్పటి సబ్ కలెక్టర్ నివేదికను కలెక్టర్ కు ఇచ్చి ఉన్నారన్నారు.. అయినా ఏపీయూడబ్ల్యూజే నాయకులు కూడా మీ దృష్టికి తీసుకువచ్చారు.. కాబట్టి మీరు కూడా దయచేసి నిజానిజాలు నిగ్గు తేల్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ ను తమ అదుపులో ఉంచుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు విజయవాడ జర్నలిస్టుల సంక్షేమాన్ని మరచి ప్రెస్ క్లబ్ డబ్బును దారి మళ్లించటమే కాక రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థలకు భారీగా బకాయి పడ్డారన్నారు.. అందులో భాగంగా ఇప్పటికే ఇరిగేషన్ శాఖ వారు కోటి 82 లక్షలకు పైగా కట్టాలని డిమాండ్ నోటీసిస్తూ ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ నోటీస్ ఇచ్చిందన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నిర్వాహకులుగా ఉన్న వారు వాటర్ టాక్స్ కట్టకపోతే మున్సిపల్ వారు డిస్ కనెక్ట్ చేశారని, అయితే దానిని అనధికారికంగా ఏపీయూడబ్ల్యూజే నేతలు తిరిగి నీటి చౌర్యానికి పాల్పడ్డారని నాలుగు లక్షల 50 వేలు పెనాల్టీని విధిస్తూ మున్సిపల్ వారు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా "ప్రెస్ క్లబ్ సొంత బిల్డింగ్" కి మాత్రమే ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు జీవో వర్తిస్తుండగా వారు యూనియన్ పేరు మీద జర్నలిస్టుల సంక్షేమ మరిచి ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని వాడుతున్నారని ప్రెస్ క్లబ్ ఆదాయం దుర్వినియోగం అవుతుందనీ వారు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వారీ ఆడిటే పెద్ద ఉదాహరణ గా పేర్కొన్నారు.. ప్రెస్ క్లబ్ కు 2018 రిజిస్ట్రేషన్ తప్ప దానికి కనీసం బ్యాంక్ ఎకౌంట్ కూడా లేకుండా ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని యూనియన్ ఆదాయంగా చూపెట్టుకుంటు న్నారన్నారు. ప్రభుత్వ నిధులకు, దాతల ఫండ్స్ కి "ప్రెస్ క్లబ్" అంటూ. జర్నలిస్టుల సంక్షేమం వచ్చేవరకు ఇది యూనియన్ సంబంధించినదని వారు చేస్తున్న వాదనపై విచారణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ లోకి వారి ఇష్టం లేకపోతే జర్నలిస్టులు వస్తే వారిని దుర్భాషలాటమే కాక బయటకు నెట్టు వేసేన సంఘటనలు ఈ మధ్య జరిగాయనీ వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటి మీద కూడా విచారణ చేయవలసిందిగా కోరారు. విజయవాడలో దాదాపు 1500 పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500 వరకు వివిధ కేడర్లలో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నా రన్నారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రెస్ క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపించి కమిటీ ప్రకటించు కున్నాం న్నారు. ఆ 122 మందిలో వర్కింగ్ జర్నలిస్టులు అతి తక్కువగా ఉన్నారనీ,. గుంటూరు, కర్నూల్ వారిని కూడా విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా చూపెట్టారనీ వారు తెలిపారు. అనేక ప్రముఖ పత్రికలకు, ఛానల్ కు, నిజంగా నడుస్తున్న ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులకు మెంబర్ షిప్ లేదనీ,. వారి మెంబర్షిప్ లిస్ట్ మీద కూడా ఎంక్వయిరీ చేసి వర్కింగ్ జర్నలిస్టులో నిర్ధాయించవలసిందిగా కోరారు.దాని పైన మేము అధికారుల దృష్టికి గత మూడు సం. సంవత్సరాల నుంచి తీసుకు వెళ్తూన్నా మని..అందులో భాగంగా గౌరవ సబ్ కలెక్టర్ గారు ఏపీయూడబ్ల్యూజే నాయకుల వద్ద ఏ రకమైన ఆధారాలు లేవు ... ఇది అందరూ ప్రెస్ క్లబ్ గా మార్చడం కోసం తగు సూచనలు కలెక్టర్ గారికి చేసి ఉన్నారన్నారు. కలెక్టర్ గారు గత నెలలో విచారణకు పిలిస్తే ఏపీయూడబ్ల్యూజే నాయకులు హాజరు కాలేదనీ, తిరిగి ఈ నెలలోనే వాయిదా ఉన్నదనీ. ప్రెస్ క్లబ్ ను విజయ వాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికి ఉపయుక్తమయ్యే విధంగా, ఏపీయూడబ్ల్యూజే ఆక్రమణ చెర లో ఉన్న "విజయవాడ ప్రెస్ క్లబ్ విజయవాడ జర్నలిస్టులందరి ప్రెస్ క్లబ్ గా నిలబడే విధంగా" మీరు విచారణ చేసి తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అందరిది సాధన సమితి నాయకులు సిపిని కోరారు...... సీపీని కలిసిన వారిలో విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిదీ సాధన సమితి నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, మహాటివి గాంధీ, కె. ప్రసాద్ బాబు, ఎవివి శ్రీనివాసరావు, కె. నమ్మయ్య, చందన మధు, కాకుమాను వెంకట వేణు, మరీదు ప్రసాద్ బాబు, యామినేని వెంకటరమణ, అంతరాత్మ శ్రీనివాసరావు, తాళ్లూరి అనిల్, ఎన్ ఎస్ ఆర్, పసుపులేటి చైతన్య, ప్రశాంత్, మల్లిఖార్జునరావు, తాడికొండ బాలాజీ, దుర్గం ప్రతాప్, దార్ల ఉదయ్ కుమార్, సాయి, నరసింహారెడ్డి, నాగవరుణ్, బంగార్రాజా, చరణ్, వాసు, శేఖర్, పాల్గొన్నారు.

# రైతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ముఖాముఖీ కార్యక్రమం

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ**




**తొలి సమయం వరంగల్ జూన్ 23**
వానాకాలం 2025 నకు సంబంధించి పంట సాగుకై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం అనగా (24, జూన్) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారుఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలోనీ (33) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు,ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా నియమించబడిన జిల్లా/ మండల స్థాయి అధికారులు , రైతు వేదికల వద్దకు ప్రజాప్రతి నిధులను ఆహ్వానించాలని, రైతులు రైతు వేదికలలో పెద్దఎత్తున చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 1,52,975 మంది రైతులకు 153 కోట్ల 47 లక్షల రైతు భరోసా డబ్బులు నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**తొలి సమయం వరంగల్ జూన్ 23**
జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డియార్వో విజయలక్ష్మి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి,నర్సంపేట ఉమారాణి పాల్గొని ప్రజలనుండి స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని,ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 121 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ 53, హౌసింగ్ 14 దరఖాస్తులు వచ్చాయని మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని ,ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సాంకేతికంగా సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఐ పెండెన్సీ లేకుండా చూడాలని, గ్రీవెన్స్ పోర్టల్ లో పెండేల్సీ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, %వ% ఫైలింగ్ విధానాన్ని అమలుచేయాలని, ,బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పని సరి అని జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.వ్యవసాయ, ఆరోగ్య, విద్యా శాఖ మరియు తదితర శాఖలు శాఖపరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నిర్ణీత గడువులో గాపనులు చేయించాలని పనులపై పూర్తి స్తాయిలో పర్యవేక్షణ చేసి లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారువిద్యా శాఖ విషయంలో టాయిలెట్లు, వాష్ రూమ్ లో ఏవైతే మరమత్తులు చేయవలసి ఉన్నట్లైతే ఆయా స్కూళ్లను పరిశీలించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పనులు పూర్తి చేయాలని, జిల్లాలో ఉన్న హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న నీటి ట్యాంక్ లను క్లీనింగ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని మరియు ఆర్ సి ఓ లను ఆదేశించారు.ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా కో.పరేటివ్ అధికారి నీరజ, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, హార్టికల్చర్ అధికారి అనసూయ, డిబిసిడివో పుష్పలత,జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వం ",సంబంధిత అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ముసుకు వీరుల కేసును ఏసీపీకి అప్పగించండి

**హైకోర్టును ఆశ్రయించిన ఎస్ఎస్ రావు**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 23:**
విజయవాడ. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఏపీయూడబ్ల్యూజే) మరియు విజయవాడ ప్రెస్ క్లబ్ అవినీతి అక్రమాలపై ప్రత్యేక విచారణ కు నందిగామ ఏసీపీను విచారణ అధికారిగా నియమించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఎస్.శ్రీనివాసరావు ఆశ్రయించారు. ఏపీయూడబ్ల్యూజే మరియు విజయవాడ ప్రెస్ క్లబ్ నాయకులు పలు అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రభుత్వాన్ని అలాగే జర్నలిస్టులను మోసగించటంపై పలు అభియోగాలతో జగ్గయ్యపేట లోని న్యాయస్థానంలో కేసు వేయగా జగ్గయ్యపేట పట్టణ పోలీసు వారిని విచారణ కొరకు ఆదేశించిన విషయం తెలిసిందే. జగ్గయ్యపేట పట్టణ పోలీస్ విచారణను కాలయాపన చేయటంపై నందిగామ పోలీస్ డివిజనల్ అధికారిచే విచారణ జరిపించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని ఆచరించిన మీదట హైకోర్టు వారు కేసును స్వీకరించి , విచారణ చేపట్టినట్లు శ్రీనివాస్ రావు తెలిపారు.

# సాయంత్రంలోగా చంపేస్తాం

**-ఎంపీ రఘునందన్ రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్**



**తొలి సమయం హైదరాబాద్ జూన్ 23:**
బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్ కలకలం రేపుతోంది. ఇవాళ సాయంత్రంలోగా చంపేస్తామంటూ మావోయిస్టుల పేరుతో తనకు బెదిరింపు కాల్ వచ్చినట్లు రఘునందన్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మేడ్చల్ జిల్లా దమ్మాయి గూడలో ఓ కార్యక్రమంలో ఉండగా డీజీపీ, మెదక్ ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు ఎంపీ ఫిర్యాదు చేశారు. మధ్యప్రదేశ్ కు చెందిన మావోయిస్టు నుంచి బెదిరింపు కాల్ వచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు

# రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టివేత



**తొలి సమయం హైదరాబాద్ జూన్ 23:**
రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టుకుంది యాంటీ నార్కొటిక్ బృందం. సుమారు రూ.30లక్షలు విలువ చేసే కొకైన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నైజీరియా నుంచి భారత్ వచ్చిన ఓ వ్యక్తి పలు రేవ్ పార్టీలకు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అతడి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఆరుగురు సెలబ్రెటీలను పోలీసులు గుర్తించారు. ఒక నైజీరియన్తో పాటు ఇద్దరు డ్రగ్స్ ప్లీడర్న్ అదుపులోకి తీసుకున్నారు.

# సర్పంచ్ ఎన్నికలు ఎందుకు పెట్టలేదు

**-రాష్ట్రప్రభుత్వంపై హైకోర్టు సీరియస్**



**తొలి సమయం హైదరాబాద్ జూన్ 23:**
గత ఏడాది ఫిబ్రవరిలో సర్పంచుల పదవీకాలం పూర్తయితే ఇంతవరకు ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని, ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పండని ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ ను నిలదీసిన హైకోర్టు దీంతో ఎన్నికలు నిర్వహించేందుకు మరో 60 రోజుల సమయం కావాలని కోర్టును విజ్ఞప్తి చేసిన ఎన్నికల కమిషన్

# గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత

**తొలి సమయం హైదరాబాద్ జూన్ 23:**



గొల్ల కుర్మలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని గాంధీ భవన్ ముందు గొర్రెలతో ఆందోళనకు దిగిన గొల్ల కుర్మల సంఘాలు వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ గాంధీ భవన్ లోపలికి వెళ్ళే ప్రయత్నం చేయగా అడ్డుకున్న పోలీసులు.

## హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టు కున్న హన్మకొండ పోలీస్ సిబ్బంది




**తొలి సమయం వరంగల్ జూన్ 23**

హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిషోర్ ఇచ్చిన వివరాల ప్రకారం కిషన్ పుర ఏరియాలో ఒక పాన్ షాప్ లో నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్న పాన్ షాప్ ఓనర్ కనుకుంట్ల శివ పట్టుకొని అతని వద్దనుండి 8039 రూపాయల విలువగల నిషేధిత పొగ ఉత్పత్తులను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిషేధిత ఉత్పత్తులు పట్టుకున్న ఎస్ఐ పరశురాములు మరియు బ్లూ కోర్టు సిబ్బంది రాజు తిరువర్ధన్లను సిఐ గారు అభినందించారు ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత పొగాకు ఉత్పత్తులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

## యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ పాదం ఆపరేషన్ గ్రాండ్ సక్సెస్ అయినా శుభ సందర్భంగా డాక్టర్ గోపి లాల్ కు కృతజ్ఞతలు తెలిపారు



**తొలి సమయం వరంగల్ జూన్ 23**

మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ రోడ్ సిద్ధార్థ హాస్పిటల్ పాదం ఆపరేషన్ గ్రాండ్ సక్సెస్ అయిన శుభ సందర్భంగా యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ డాక్టర్ గోపిలాల్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇటీవల యాక్సిడెంట్లో సిలివేర్ అనిల్ కు గాయాల కారణంగా పాదం యొక్క ఆపరేషన్ చేయాల్సి వచ్చింది అందులో ఆపరేషన్ గ్రాండ్ సక్సెస్ అవడంతో డాక్టర్ తో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ ఉపేందర్ రావు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం

### జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొన్న ఏనుగుల అర్జునరావు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23**

కొత్తగూడెం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్న ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనలతో ప్రతి గ్రామానికి, ప్రతి పట్టణాని రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంతో పాటుగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే తీసుకెళ్తామని ఏఐసీసీ సంవిధాన్ కమిటీ మెంబర్ ఏనుగుల అర్జున రావు అన్నారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలను విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు నాయకులందరిని కలుపుకొని ముందుకు సాగుతామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 23**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపూర్,గ్రామంలో, నల్లబెల్లి మండల కేంద్రం లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులలతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిసి వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె ను తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు విద్యార్థులతో నేరుగా కలెక్టర్ మాట్లాడి మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జెడ్పి సీఈఓ రామి రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్, హౌసింగ్ సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు

# అంతర్జాతీయ ఒలంపిక్ డే సెలబ్రేషన్స్

**తొలి సమయం వరంగల్ జూన్ 23**

అంతర్జాతీయ ఒలంపిక్ డే సెలబ్రేషన్ లో భాగంగా పోచం మైదానం చౌరస్తా నుండి ఓ సిటీ స్టేడియం వరకు ఒలంపిక్ డే రన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రామ్ రెడ్డి, జడ్పీ సీఈఓ పాల్గొన్నారు. క్రీడా రంగం ద్వారా కేవలం ఆరోగ్యమే కాదు దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించడానికి అవసరమైన క్రీడా నైపుణ్యాలను తీర్చిదిదు కోవడానికి అవకాశాలను ఇవ్వడంతో పాటుగా జీవితం గమనంలో ఎదురయ్యే సమస్యలను అధిగమిం చడానికి కావలసినటువంటి నైపుణ్యాలను కూడా నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు140 కోట్ల జనాభాలో మనం ఎన్ని పత కాలను సాధించాము? అనే ప్రశ్న కంటే మన వంతుగా మన ఇంట్లో ఉన్న పిల్లలను ఎంతమందిని క్రీడారంగానికి పరిచయం చేస్తున్నాము అనే ప్రశ్నను ఎవరికి వారు వేసుకో వాలని అన్నారు. క్రీడారంగంలో ఉన్నటువంటి ఉపయోగాలను అర్థం చేసుకొని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ బి కైలాష్ యాదవ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ న బొమ్మినేని రవీందర్ రెడ్డి, రైసింగ్ సన్ విద్యా శాఖ చైర్మన్ గారైన షణ్ముఖ చారి, డి వై ఎస్ ఓ కోచ్ లు %ఉ% సిబ్బంది, వివిధ క్రీడా సంఘాల బాధ్యులైన అధ్యక్ష కార్యదర్శులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మరియు వివిధ పాఠశాలల నుండి దాదాపు 400 మంది విద్యార్థిని విద్యార్థులు , ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్ పాల్గొన్నారురన్ ముగిసిన తర్వాత" ఓ సిటీ స్టేడియం" నందు క్రీడాకారులకు మెడల్స్ ని ముగింపు కార్యక్రమ ముఖ్య అతిథి శ్రీ బొమ్మినేని రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.




## ఎస్సీ ,ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణకు దరఖాస్తులు



**తొలి సమయం వరంగల్ జూన్ 23**

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం కరపత్రాన్ని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మరియు మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు %http://t sstudycircle.co.in% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే 07.07.2025 వరకు దరఖాస్తు జేసుకోవల సిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 13.07.2025 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 మసాలా పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరి పిలుపునిచ్చారు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, డి ఆర్ డి ఓ మీనా శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి బి నిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు తెలంగాణ యస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖా సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్ గారు, కనకన్న తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ 33వ డివిజన్ అంకం సంపత్ అనే

## దివ్యాంగుడికి దివ్యాంగుల సంఘం సహకారంతో జీవనోపాధి

**తొలి సమయం వరంగల్ జూన్ 23**

వరంగల్ లోని సాకరాశి కుంట 33 వ డివిజన్ లో అంకం సంపత్ అనే నిరుపేద దివ్యాంగుడు జీవనోపాధి లేక కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నాడు. కావున ఇతనికి జిల్లా దివ్యాంగుల సంఘం సహకారంతో జీవనోపాధి కల్పించుటకై ఒక షాపును నడుపుకొనుటకు ఒక డబ్బాను ఇప్పించడం జరిగింది. దీనిలో ఇతను పంపుచార్ షాపును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనిని సోమవారం రోజున స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ - సుధాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ షాపును ప్రారంభించడం జరిగింది. అనంతరం స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ - సుధాకర్ మాట్లాడుతూ తన డివిజన్ లో నిరుపేద దివ్యాంగునికి ఉపాధి కల్పించుటలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలపడం జరిగింది. అనంతరం నిరుపేద



దివ్యాంగుడు అంకం సంపత్ మాట్లాడుతూ తనకు సహకరించిన స్థానిక కార్పొరేటర్ కు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులకు మరియు దివ్యాంగ పెద్దలకు మరియు జవాన్ కు మరియు డబ్బా ముందున్న స్థల యజమానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంఘ ప్రతినిధులు ఎండి అజీమ్, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, నీలం రాజు మరియు జవాన్ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు శివకృష్ణ, కత్తెర శాల శ్రీధర్, హుస్సేన్, బైరి ప్రతాప్, రాముల బిక్షపతి, బొమ్మగాని శ్రీనివాస్, రామగిరి గణేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# విజయవంతంగా "ఒలంపిక్ డే" రన్

## డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్ -పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని కలెక్టర్ జితేష్ పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23** కొత్తగూడెం స్పోర్ట్స్, ఒలంపిక్ డే రన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా%ఙూా% పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ ఒలంపిక్ డే రన్ కు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ పాటిల్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి %ాఖ% సాబీర్ పాష,%ూజజ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు పాల్గొని ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ఒలంపిక్ డే రన్ ను ప్రారంభించారు. ఒలంపిక్ రన్ రైల్వే స్టేషన్ దగ్గర ప్రారంభమై బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్దనుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ప్రకాశం స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ఈ ఒలంపిక్ డే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ, క్రీడలు నిత్యం ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, శారీర దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అన్నారు. అలాగే క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో నిలిచి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.ఈ ఒక్క రన్ లో ఉత్సాహంగా పలు క్రీడా సంఘాల కార్యదర్శులు, పీఈటీ, పీడీ లు కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23** రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి



రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంది

## అడిషనల్ ఎస్పీ నరేందర్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే రవాణా శాఖ అధికారుల సహకారంతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది.వారికి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి.నరేందర్ చేతుల మీదుగా లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి. నరేందర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,మెడికల్ క్యాంపు లు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.కొంతమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తనిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండలంలోని యువతను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రవాణా శాఖ అధికారుల సహకారంతో డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించిడంలో కృషిచేసిన గుండాల సీఐ రవీందర్,కానిస్టేబుల్ శంకర్ ను ప్రత్యేకంగా అభినందించినారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.యస్.పి. యన్.చంద్రభాను,గుండాల సీఐ లోడిగ రవీందర్,గుండాల యస్.ఐ రవూఫ్ మరియు గుండాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. .

# గ్రామాభివృద్ధి నిధుల కోసం కేంద్ర మంత్రి సంజయ్‌కి పోతిరెడ్డి పేట గ్రామస్తుల వినతి



**హుజురాబాద్ /జూన్ 23: )** గ్రామాభివృద్ధి కోసం తమకు నిధులు కేటాయించాలనికరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామస్తులు సోమవారం తెలంగాణ బీసీ సిటిజన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు పోతిరెడ్డిపేట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవునూరి కిరణ్ కుమార్, కంకణాల పరుశరాములు గ్రామ అభివృద్ధి కొరకు వినతి పత్రం అందజేశారు. లింగాపురం నుండి మాచినపల్లి వరకు తమ గ్రామం నుండి గతంలో మట్టి రోడ్డు మంజూరు కాగా దానిని బిటిగా మార్చాలని, పోతిరెడ్డిపేట నుండి కనపర్తి గ్రామం వరకు నూతనబీటీ రోడ్డు మంజూరీ చేయాలని కోరగా కేంద్రమంత్రి సంజయ్ పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, తెలంగాణ బీసీ సిటిజన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, మండల అధ్యక్షులు రావుల కుమార్, మాజీ సర్పంచ్ చందుపట్ల పరందములు, మాజీ ఎంపీటీసీ నరుకుడు సామెల్,ఎమ్మార్పీఎస్ నాయకులు దేవునూరి రవీందర్, కాలేశ్వరం సాల్ మోన్, చొల్లేటి మల్లారెడ్డి, చెన్నోజు భద్రయ్య, నందిపేట పరమేశ్వర్, మంతెన సురేందర్, పోచంపల్లి సమ్మయ్య, దేవునూరి బాబు, మామిడి రమేష్ గూళ్ళ శ్రీనివాస్ పొడి శెట్టి రాజు అయిలి సతీష్,జూపాక అమరేంద్ర చారి, బొలెవేని రాజు, కంకణాల కుమార్, కంకణాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ కొరకు జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

## సిఐటియు జిల్లా నాయకులు ఎం బి నర్సారెడ్డి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం జూన్ 23** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికుల హక్కులను పరిరక్షణ కొరకు జరగనున్న సార్వత్రిక సమ్మెను ప్రతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి కోరారు. సోమవారం జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామదీపికలు వెలుగు ఆఫీసులో స్థానిక ఏపిఎం జగదీష్ కి సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా గ్రామ దీపికల ను ఉద్దేశించి సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ,ఎంబీ నర్సారెడ్డి, మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో కార్మికులపై నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తూ వారికున్న మౌలిక హక్కులను కూడా కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను, అవలంబిస్తున్నదని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మిక కోడ్లు తీసుకొస్తున్నారని విమర్శించారు.గతంలో బానిస సమాజంలో, బానిసలును ఏ విధంగా హింసించే వాళ్ళు ఆ విధంగా మోడీ ప్రభుత్వం హింసిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు పెంచుతూ, కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి, నాలుగు కోడ్లుగా తీసుకొస్తూ, వారికి ఏ విధమైన కార్మిక హక్కులు లేకుండా చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని కి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, పిలుపునివ్వడం జరిగినదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కార్మికులు తమ హక్కులు రక్షించుకొనుటకై తొమ్మిదో తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల రంగాల సంఘాల కార్మికులు భాగస్వామ్యులు కావాలని లేనియెడల ఈ బీజేపీ మోడీ ప్రభుత్వం మరిన్ని కఠిన చట్టాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నదని హెచ్చరించారు. అసంఘటిత కార్మికులందరూ దేశవ్యాప్త సమ్మెను ,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు వైవి రామారావు , రాంబాబు,మరియు గ్రామ దీపికల సంఘం జిల్లా నాయకులు ,చంద్ర లీల, మరియు స్థానిక గ్రామ దీపికల సంఘం నాయకులు, సీతారత్నం, రమాదేవి ,కామేశ్వరి, శ్యామల, సల్మా, మరియు అనేకమంది గ్రామదీపికలు పాల్గొన్నారు

# దివంగత వీవీ గిరి, సంజయ్ గాంధీలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**పీపుల్స్ జడ్జ్ మెంట్ (తిమ్మాపూర్ జూన్ 23):-** భారత మాజీ రాష్ట్రపతి వరాహగిరి వెంకటగిరి గిరి, దివంగత జాతీయ కాంగ్రెస్ నేత దివంగత నేత సంజయ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి తదితరులు దివంగత నేతలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి వీవీగిరి దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా సమర్థవంతంగా పని చేశారన్నారు. బ్యాంకుల జాతీయీకరణలో వీవీగిరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వివిధ హోదాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే విధానాలు, చర్యలను నిరసిస్తూ పదవులకు రాజీనామా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మరో జాతీయ నేత దివంగత సంజయ్ గాంధీ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అని పేర్కొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన జక్కని సంజయ్

**హుజురాబాద్/ శంకరపట్నం జూన్ 23:** శంకరపట్నం మండల తాహసిల్దార్ గా నూతనంగా నియమితులైన సురేఖ ను ఈ రోజు బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు, మండలంలోని రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తూ ప్రజా సేవలో జిల్లాకు ఆదర్శంగా నిలవాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో యంఆర్పిఎస్ మండల అధికార ప్రతినిధి కోడూరి మహేష్, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు చల్లూరి రాజేందర్, యంఆర్పీఎస్ మండల కార్యదర్శి యమునూరి నాగరాజు, చల్లూరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ది కాంగ్రెస్ నేత ప్రణవ్

**హుజురాబాద్ /జూన్ 23:** సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలోఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.